పత్రికా ప్రకటన

ఖగోళ, అంతరిక్ష శాస్త్రాలపై ఆసక్తిని రేపేలా ప్లానిటోరియమ్

అందరి సలహాలతో కార్యాచరణ-

నిపుణులతో సమావేశమైన మెట్రోపాలిటన్ కమిషనర్ పి.కోటేశ్వర రావు

విఎంఆర్డిఏ, ఫిబ్రవరి 3: ఖగోళ, అంతరిక్ష శాస్త్రాలపై ఆసక్తిని రేపేలా ప్లానిటోరియమ్ ఏర్పాటు చేస్తున్నామని మెట్రోపాలిటన్ కమిషనర్ పి.కోటేశ్వర రావు తెలిపారు. ప్లానిటోరియమ్ ఏర్పాటు పై మెట్రోపాలిటన్ కమిషనర్ పి.కోటేశ్వర రావు ఆధ్వర్యం లో నిపుణులతో సోమవారం తొలి సమా వేశం నిర్వహించారు. సమావేశానికి ముందు నిపుణులు కైలాసగిరి పై ప్లానిటోరియమ్ ఏర్పాటు చేయబోయే స్థలాన్ని సందర్శించారు. అనంతరం విఎంఆర్డిఏ కార్యలయంలో జరిగిన సమావేశం లో సభ్యుల సలహాలను కమిషనర్ స్వీకరించారు. ప్లానిటోరియమ్ సైజు, ఏ రకమైన డోమ్ ఏర్పాటు చేయాలి, సిటింగ్ పరిమాణం, ఎన్ని షో లు వేయాలి, ఒక్కో షో కు ఎంత సమయం కేటాయించాలి, సెర్వెర్స్, స్క్రీన్, సౌండ్, ఎక్విప్మెంట్ తదితర సాంకేతిక అంశాలపై పలు సలహాలను, సూచనలను అందించారు. ప్లానిటోరియమ్ లో చూపే వివరాలను బైట డిజిటల్ లైబ్రరి లో పొందుపరచాలని, అలాగే విద్యార్థులకు , నాలెడ్జ్ ను పెంపొందించేలా వర్క్ షాప్స్ ను , ఇంటరాక్టివ్ తరగతులను నిర్వహించాలని సుభ్యులు సూచించారు.

కమిషనర్ కోటేశ్వర రావు మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు శాస్త్ర సాంకేతిక రంగాలలో విద్య, విజ్ఞానం అందించడంతో పాటు పరిశోధనకు కూడా ఉపయోగ పడేలా డిజైన్ చేయాలన్నారు. వీక్షకులకు వినోదం తో పాటు ఖగోళ, అంతరిక్ష శాస్త్రాలపై ఆసక్తిని రేపేలా, మళ్ళీ మళ్ళీ చూడాలనిపించేలా ఉండాలన్నారు. అన్ని అంశాల పై తదుపరి సమావేశం లో స్పష్టత వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ డా.మనజీర్ జిలానీ సామూన్, కమిటీ సభ్యులు కోల్కతా బిర్లా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రిసర్చ్ డైరెక్టర్ డా. దేవిప్రసాద్ దువారి , (Dr. Debiprasod Duari), బెంగళూర్ జవాహరలాల్ నెహ్రూ ప్లానిటోరియమ్ డైరెక్టర్ డా.ప్రమోద్ జి.గల్గాలి (Dr.Pramod G.Galgali), JNTU IT Head డా. జయ సుమ, Curator, NCSM, KOLKATA డా. ప్రమోద్ గ్రోవర్, Curator (Retd) NCSM, KOLKATA జిలానీ (Jeelani) , సెక్రెటరీ శ్రీనివాస్, ఎస్.ఈ రామ్మోహన్ రావు, ఈఈ భవాని శంకర్, సోమశేఖర్ , ఏ.ఈ మూర్తి తదిరులు హాజరైనారు.

జారీ: పిఆర్ ఓ, వి ఎం ఆర్ డి ఏ